# నాటకం - నాటిక - ఏకాంకిక

1. సర్వకళల సమాహారం?

జ. నాటకం

2. రూపకాలు ఎన్ని?

జ. 10(దశ రూపకాలు)

3. దశరూపకాల్లో ఉత్తమమైన రూపకం?

జ. నాటకం

4. నాటకంలో ఎన్ని సంధులుంటాయి?

జ. 5(ఐదు)

5. తొలి తెలుగు స్వతంత్ర నాటకం?

జ. మంజరీ మధు కరీయాలు

6. 'మంజరీ మధుకరీయం'ను ఎవరు రాశారు?

జ. కోరాడ రామచంద్రశాస్త్రి

7. సంస్కృతం నుంచి ఆంధ్రీకరించిన తొలి రూపకం?

జ. నరకాసుర విజయ వ్యాయోగం

8. ఆంగ్లం నుంచి ఆంధ్రీకరించిన తొలి నాటకం?

జ. సీజరు చరిత్ర

9. 1876లో సీజరు చరిత్ర నాటకాన్ని రచించెందెవరు?

జ. వావిలాల వాసుదేవ శాస్త్రి

10. మొట్టమొదటి సాంఘిక నాటకం?

జ. నందక రాజ్యం

11. మొట్ట మొదట ప్రదర్శించిన నాటకం?

జ. వ్యవహార ధర్మ బోధిని(1880)

12. 'వ్యవహార ధర్మబోధిని' నాటకాన్ని రాసిందెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

13. 'చమత్కార రత్నావళి' నాటకాన్ని రాసిందెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

14. చమత్కార రత్నావళికి మూలమైన ఆంగ్ల రచన?

జ. షేక్స్‌పియర్ 'కామెడీ ఆఫ్ ఎర్రర్స్'

15. కందుకూరి ఆంధ్రీకరించిన కాళిదాసు నాటకం?

జ. అభిజ్ఞాన శాకుంతలం

16. తొలి తెలుగు విషాద నాటకం?

జ. విషాద సారంగధర(1887)

17. 'విషాద సారంగధర' నాటకాన్ని రాసిందెవరు?

జ. ధర్మవరం రామకృష్ణమాచార్యులు

18. ఆంధ్ర నాటక పితామహుడు?

జ. ధర్మవరం రామకృష్ణమాచార్యులు

19. ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడు?

జ. కోలాచలం శ్రీనివాసరావు

20. 1905లో వాణీవిలాస నాటకశాలను స్థాపించిందెవరు?

జ. కోలాచలం శ్రీనివాసరావు

21. ప్రతాపరుద్రీయం నాటకాన్ని రాసిందెవరు?

జ. వేదం వెంటకరాయ శాస్త్రి

22. 'గయోపాఖ్యానం' అనే పౌరాణిక నాటకమెవరిది?

జ. చిలకమర్తి లక్ష్మీనరసింహారావు

23. 'ఆంధ్రా షేక్స్‌పియర్' గా బిరుదు పొందిందెవరు?

జ. పానుగంటి లక్ష్మీనరసింహారావు

24. కంఠాభరణం అనే హాస్య నాటిక ఎవరిది?

జ. పానుగంటి లక్ష్మీనరసింహారావు

25. కన్యాశుల్కం నాటక రచయిత?

జ. గురజాడ అప్పారావు

26. 'తాంబూలం ఇచ్చేశాను, తన్నుకు చావండి' అని కన్యాశుల్కంలో అన్నది ఏ పాత్ర?

జ. అగ్నిహోత్రావధాన్లు

27. 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అని కన్యాశుల్కంలో అన్నదెవరు?

జ. గిరీశం

28. ఆత్రేయ గారి నాటకాలు?

జ. ఎన్.జీ.ఓ పరివర్తన కప్పలు భయం విశ్వశాంతి

29. నర్తనశాల, అనార్కలి, వేనరాజు, తల్లిలేని పిల్ల, నాటకాలు రాసిందెవరు?

జ. విశ్వనాథ సత్యనారాయణ

30. త్రిపురనేని రామస్వామి చౌదరి నాటకాలు?

జ. కురుక్షేత్ర సంగ్రాహం, శంబూక వధ, ఖూనీ

31. పాండవోద్యోగం నాటకాన్ని రాసిందెవరు?

జ. తిరుపతి వేంకటకవులు

32. వరవిక్రయం అనే సాంఘిక నాటకమెవరిది?

జ. కాళ్లకూరి నారాయణరావు

33. 'పురూరవ', 'విడాకులు' ఎవరి నాటకాలు?

జ. గుడిపాటి వెంటక చలం

34. నాటక ఆరంభంలో నాంది ఉంటే నాటకం చివర ఉండేది?

జ. భరతవాక్యం

35. ఒకే అంకం, ఒకే రంగం, ఒకే అంశం, ఒకే విషయం, సంక్షిప్తత అనే లక్షణాలు కలిగినది?

జ. ఏకాంకిక(వన్ యాక్ట్ ప్లే)

36. ముద్దు కృష్ణగారి ఏకాంకికలు?

జ. టీ కప్పులో తుపాను, అనార్కలి

37. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఏకాంకికలకు ఏమని పేరు పెట్టారు?

జ. రూపకలు

38. భమిడి పాటి కామేశ్వరరావు ఏకాంకికలు?

జ. కచటతపలు

39. 'ఎవరు దొంగ?' ఇది ఎవరి ఏకాంకిక?

జ. ఆత్రేయ

40. 'కొత్తగడ్డ' పేర ఏకాంకికలు రాసిందెవరు?

జ. నార్ల వేంకటేశ్వరరావు